క్లుప్తంగా

జాతీయ జెండా ఆవిష్కరణ



జెండాను ఆవిష్కరిస్తున్న మానవతారాయ్

సత్తుపల్లి: క్విట్ ఇండియా దినోత్సవాన్ని పురస్కరించుకుని బుధవారం స్థానిక క్యాంప్ కార్యాలయం వద్ద టీపీసీసీ జనరల్ సెక్రటరీ కోటూరు మానవతారాయ్ జాతీయ జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వాతంత్ర పోరాటంలో ఎందరో మహనీయులు తమ జీవితాలను త్యాగం చేశారని తెలిపారు. నాయకులు రావి నాగేశ్వరరావు, దేశిరెడ్డి సత్యనారాయణరెడ్డి, గాదిరెడ్డి సుబ్బారెడ్డి, రామిశెట్టి సుబ్బారావు, ఐ.కృష్ణ, పసల ఏడుకొండలు, కొమ్మేపల్లి బాజీ, వెల్లంపల్లి ఏడుకొండలు, గద్దల కిరణ్, కొమ్మేపల్లి ఖలీల్, యూసుఫ్ పఠాన్ పాల్గొన్నారు.

రక్తదాన శిబిరం

కల్లూరు: తలసేమియా బాధితుల కోసం కల్లూరు మండల యూత్ ఆధ్వర్యంలో బుధవారం స్థానిక ఫ్రూట్ మార్కెట్ యార్డ్‌లో రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వైద్యులను యూత్ సభ్యులు సన్మానించారు. రైతు సమన్వయ సమితి మండల కన్వీనర్ డాక్టర్ లక్కినేని రఘు, డాక్టర్ పైడిపల్లి రాధాకృష్ణమూర్తి, కె.వంశీ, కాటేపల్లి రజనీకాంత్, సంపసాల వెంకటకృష్ణ, కట్టబోయిన కిషోర్, అమ్మిక వెంకటేశ్వరరావు, పరిగడపు కృష్ణ, ఖాసీం, నల్లగట్ల రాజేష్ పాల్గొన్నారు.

ప్రాథమిక విద్య స్థాయిలో ప్రాజెక్టులు కీలకం

సత్తుపల్లిటౌన్: ప్రాథమిక విద్యాస్థాయిలో బోధన, అభ్యాసన ప్రక్రియ ఆధారంగా మూల్యాంకనం జరుగుతుందని సత్తుపల్లి పాత సెంటర్ పీఎస్ హెచ్‌ఎం చిత్తలూరి ప్రసాద్ తెలిపారు. పాఠశాలలో బుధవారం ఆయన మాట్లాడుతూ తరగతుల వారీగా ప్రాజెక్ట్ వర్క్‌లు విజయవంతంగా నిర్వహిస్తున్నామని తెలిపారు. అనంతరం ఐదో తరగతి విద్యార్థులతో ఇంగ్లిష్ ఉపాధ్యాయుడు పంతంగి నర్సింహారావు చేయించిన ప్రాజెక్టులను ప్రదర్శించారు. ఉపాధ్యాయులు జయశ్రీ, పవన్, నర్సింహారావు, నాగమణి, లాల్ అహ్మద్ పాల్గొన్నారు.

సామూహిక సీమంతాలు

కల్లూరు రూరల్: మండలంలోని చంద్రుపట్లలో ఐసీడీఎస్ ఆధ్వర్యాన బుధవారం గర్భిణులకు సామూహిక సీమంతాలు నిర్వహించారు. ఈసందర్భంగా ఎంపీపీ బీరవెల్లి రఘు, జెడ్పీటీసీ కట్టా అజయ్‌కుమార్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం మహిళా, శిశు సంక్షేమం కోసం అనేక పథకాలు అమలుచేస్తోందని తెలిపారు. సర్పంచ్ గొల్లమందల ప్రసాద్, ఎంపీడీఓ రవికుమార్, సీడీపీఓ కృష్ణకుమారితో పాటు కళావతి, రత్న, సుజాత తదితరులు పాల్గొన్నారు.

నిజాయితీ చాటుకున్న ఆర్టీసీ కండక్టర్

మధిర/వైరారూరల్: మధిర డిపోకు చెందిన ఆర్టీసీ కండక్టర్ పి.అనూష బస్సులో ప్రయాణికుడు మర్చిపోయిన స్మార్ట్‌ఫోన్ తిరిగి ఇచ్చేసి నిజాయితీ చాటుకున్నారు. ఖమ్మం నుంచి మధిర వెళ్తున్న బస్సులో వైరా మండలం కొండకొడిమ చెందిన వ్యక్తి రెబ్బవరంలో బస్సు దిగుతున్నప్పుడు ఫోన్ మరిచిపోగా కండక్టర్ భద్రపర్చింది. ఆతర్వాత ఆయన ఫోన్ చేయడంతో మధిర నుండి ఖమ్మం వెళ్లే సమయంలో రెబ్బవరం వద్దకు ఆయనకు ఫోన్ ఇచ్చేయగా కండక్టర్‌ను పలువురు అభినందించారు.

మేలుజాతి పశుగ్రాసంతో మేలు

కల్లూరు రూరల్: మేలు జాతి పశుగ్రాసం సాగు చేసి జీవాలకు ఇవ్వడం ద్వారా అధిక పాల దిగుబడి సాధించవచ్చని కల్లూరు పశు వైద్యాధికారి మమత తెలిపారు. మండలంలోని కొత్త ఎర్రబోయినపల్లి, కప్పలబంధం గ్రామాల్లో బుధవారం వైద్యశిబిరాలు నిర్వహించి పశువులకు టీకాలు వేశారు. ఈకార్యక్రమంలో సిబ్బంది శ్రీనివాస్, రాధాకృష్ణ, నయీంపాషా, నాగమణి, శ్రీనివాసరావు, సుమలత, ప్రియదర్శిని, రవి, శివకృష్ణ, విజయభాస్కర్, కోటేశ్వరావు, నాగిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వృద్ధురాలికి చేయూత

వైరా: వైరా మున్సిపాలిటీ పరిధి పల్లిపాడుకు చెందిన వృద్ధురాలు ఎస్.వెంకటనరసమ్మకు వైరా గ్రేటర్ విజన్ లయన్స్‌క్లబ్ బాధ్యులు రూ.20 వేలు విలువైన అడ్జస్టబుల్ బెడ్ అందజేశారు. గ్రేటర్ విజన్ క్లబ్ అధ్యక్షురాలు ఉంద్రు వరలక్ష్మి ఆధ్వర్యాన నిర్వహించిన ఈ కార్యక్రమంలో పీడీజీ డాక్టర్ కాపా మురళీకృష్ణ మాట్లాడారు. జీఎంటీ కోఆర్డినేటర్ డాక్టర్ ఉంద్రు శ్యాంబాబుతో పాటు లగడపాటి ప్రభాకర్‌రావు, తోటకూర శ్రీకాంత్, గంగవరపు కిషన్‌రాయ్, ధనేకుల వేణు, రామకృష్ణ పాల్గొన్నారు.

ముందస్తు అరెస్ట్

చింతకాని: ఏఐఎస్‌ఎఫ్ నాయకులు పలువురిని చింతకాని పోలీసులు బుధవారం ముందస్తుగా అరెస్ట్ చేశారు. ఏఐఎస్‌ఎఫ్ రాష్ట్ర సమితి పిలుపు మేరకు సచివాలయ ముట్టడికి వెళ్లకుండా వారిని అదుపులోకి తీసుకుని సాయంత్రం సొంత పూచీకత్తుపై విడుదల చేశారు. అరెస్ట్ చేసిన వారిలో నాయకులు షేక్ రహీం, కొత్తకొండ మురళి ఉన్నారు.

దరఖాస్తుల వేళ.. వసూళ్ల గోల

'గృహలక్ష్మి' కోసం సర్టిఫికెట్లు తీసుకుంటున్న పేదలు

- ఇదే అదనుగా దోపిడీకి పాల్పడుతున్న 'మీ సేవ' నిర్వాహకులు
- రూ.వందల్లో వసూళ్లతో పేదల జేబులు ఖాళీ





కారేపల్లి బస్టాండ్ సెంటర్‌లోని మీ సేవ కేంద్రం వద్ద రద్దీ (ఇన్‌సెట్) దరఖాస్తులు తీసుకుంటున్న ప్రజలు

కారేపల్లి: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రకటించిన గృహలక్ష్మి పథకం మీ సేవ కేంద్రాల నిర్వాహకులకు కాసులు కురిపిస్తోంది. ఖాళీ స్థలం ఉండి, ఇల్లు లేని నిరుపేదలకు ప్రభుత్వం రూ.3లక్షల ఆర్థికసాయం అందించనున్నట్లు ప్రకటించింది. అయితే, సోమవారం ప్రకటన చేసిన ప్రభుత్వం.. మంగళవారం నుంచి గురువారం వరకే దరఖాస్తులు స్వీకరించనున్నట్లు తొలుత వెల్లడించింది. దీంతో పేదలు దరఖాస్తుకు సిద్ధమయ్యారు. ఓపక్క వ్యవసాయ పనులు నడుస్తున్నా కూలీ వదులుకుని మరీ దరఖాస్తు చేసుకునే క్రమంలో అవసరమైన సర్టిఫికెట్ల కోసం మీ సేవా కేంద్రాల వద్ద బారులు దీరుతున్నారు. ఇదే అదునుగా మీ సేవ కేంద్రాల నిర్వాహకులు దోపిడీకి తెర తీశారు.

మేం చెప్పిందే లెక్క

మీ సేవ నిర్వాహకులు కుల ధ్రువీకరణ పత్రం ఆన్‌లైన్ చేసేందుకు రూ.45 తీసుకోవాల్సి ఉండగా, రూ.70 నుంచి రూ.100 వరకు వసూలు చేస్తున్నారు. అలాగే, గృహలక్ష్మి దరఖాస్తును రూ.5 నుంచి రూ.10కి బదులు రూ.30 తీసుకుంటున్నారు. గతంలో సైతం బీసీ కుల వృత్తుల వారికి ప్రభుత్వం రూ.లక్ష మంజూరు చేస్తుందని ప్రకటన వచ్చినప్పుడు దరఖాస్తుకు ఏకంగా రూ.100 నుంచి రూ.200 వరకు వసూలు చేసినట్లు ఆరోపణలున్నాయి. ఇప్పుడు మళ్లీ ఇష్టారాజ్యంగా డబ్బులు వసూలు చేస్తుండడంతో పేదల ఇక్కట్లు ఎదుర్కొంటున్నారు. అయినా చేసేదేం లేక మీ సేవ నిర్వాహకులు చెప్పినంత చెల్లించి దరఖాస్తు చేసుకునేందుకు తహసీల్దార్ కార్యాలయాలకు పరుగులు తీస్తున్నారు. ఇకనైనా రెవెన్యూ అధికారులు దృష్టి సారించి అక్రమ వసూళ్లను అరికట్టాలని పలువురు కోరుతున్నారు.

రెండింటికి రూ.100 తీసుకున్నరు..



కులధ్రువీకరణ ఆన్‌లైన్ చేసేందుకు రూ.70, గృహలక్ష్మి దరఖాస్తుకు రూ.30 తీసుకున్నారు. ఇంత ఎందుకు అడిగితే ఇష్టం ఉంటే తీసుకో, లేకపోతే వెళ్లు అన్నారు. పొలం పని వదిలేసి వచ్చినందుకు మళ్లీ వెళ్లలేక వారు చెప్పినంత ఇచ్చి దరఖాస్తు చేసుకున్నా.

– భూక్యా హర్యా, మేకలతండా

మూడు ఫారాలకు రూ.300



గృహలక్ష్మి దరఖాస్తు, కులం, ఆదాయ ధృవీకరణ పత్రాలకు మీ సేవ కేంద్రం వాళ్లు రూ.300 తీసుకున్నారు. ఒకటే రోజు గడువు ఉండడంతో వారు చెప్పినంత ఇచ్చాను. మాలాంటోళ్ల ఇబ్బందులు గుర్తించి దరఖాస్తుకు ప్రభుత్వం మరింత సమయం ఇవ్వాలి.

– బానోత్ కరుణ, భాగ్యనగర్ తండా

ఫిర్యాదులు వస్తే చర్యలు తీసుకుంటాం



మీ సేవ కేంద్రాల నిర్వాహకులు అధికంగా డబ్బు తీసుకున్నట్లు ఫిర్యాదులు చేస్తే తప్పకుండా చర్యలు తీసుకుంటాం. ఇప్పటికే లబ్ధిదారుల నుంచి మౌఖిక ఫిర్యాదులు అందడంతో విచారిస్తున్నాం. సర్టిఫికెట్ ఆన్‌లైన్‌కు రూ.45 కంటే ఎక్కువ తీసుకోవద్దు.

– వంకాయల సురేష్‌కుమార్, తహసీల్దార్, సింగరేణి

'రేషన్' కమీషన్ పెంచడంపై హర్షం



కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేస్తున్న డీలర్లు

కల్లూరు: రేషన్ డీలర్లకు కమీషన్ పెంచుతూ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంపై వారు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా అసోసియేషన్ బాధ్యులు బుధవారం సీఎం కేసీఆర్, మంత్రి గంగుల కమలాకర్ చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. అసోసియేషన్ అధ్యక్షుడు సింగిశాల ప్రసాద్‌తో పాటు కాటేపల్లి రజనీకాంత్, జంగా వెంకటేశ్వరరెడ్డి, మేరుగు వేలాద్రి, దేవరపల్లి మురళి, రాయల నాగేశ్వరరావు, సిరసాని శ్రీనివాసరావు, నల్లగట్ల రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

చింతకాని, పెనుబల్లిల్లో..

చింతకాని/పెనుబల్లి: సీఎం కేసీఆర్ చిత్రపటానికి రేషన్‌డీలర్లు చింతకాని, పెనుబల్లిలో పాలాభిషేకం చేశారు. కమీషన్ పెంపుతో పాటు ఇతర సమస్యలను పరిష్కరించడంపై వారు ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. రేషన్ డీలర్ల అసోసియేషన్ చింతకాని మండల అధ్యక్షుడు వంకాయలపాటి లచ్చయ్యతో పాటు ఉప్పుగండ్ల నాగేశ్వరరావు, కోటిలక్ష్మి, పర్సగాని తిరుపతిరావు, బండి యాకోబు, గురుస్వామి, బాలరాజు, తదితరులు పాల్గొన్నారు. పెనుబల్లిలో జరిగిన కార్యక్రమంలో జెడ్పీటీసీ చెక్కిలాల మోహన్‌రావు, ఎంపీపీ లక్కినేని అలేఖ్య, బీఆర్‌ఎస్ నాయకులు వంగా గిరిజాపతిరావు, డీలర్లు పాల్గొన్నారు.

బతికే ఉన్నా చనిపోయినట్లుగా నమోదు

రైతుబంధు సాయం కోల్పోయిన మహిళ

వైరారూరల్: వ్యవసాయ అధికారుల నిర్లక్ష్యంతో రైతుబంధు నగదు జమ కాలేదని ఆరోపిస్తూ మండలంలోని రెబ్బవరానికి చెందిన తడివిశెట్టి శ్యాంసుందర్ బుధవారం కలెక్టరేట్‌లో ఫిర్యాదు చేశారు. ఆయన వెల్లడించిన వివరాలు... శ్యాంసుందర్ భార్య విజయలక్ష్మికి ఎకరం భూమి, ఆయనకు ఎకరం భూమి ఉండగా, ఈ ఏడాది వానాకాలానికి సంబంధించి రైతుబంధు నగదు జమ కాకపోవడంతో వ్యవసాయ శాఖ అధికారులను సంప్రదించాడు. అయితే, విజయలక్ష్మి చనిపోయినట్లు రికార్డుల్లో నమోదు చేసుకున్నట్లు తెలిసిన ఆయన కలెక్టరేట్‌లో ఫిర్యాదు చేశాడు. గత వేసవిలో ఉపాధి హామీ కూలీ నగదు కూడా రాలేదని ఫిర్యాదులో పేర్కొన్నాడు. ఈ విషయమై ఏఓ ఎస్.పవన్‌కుమార్‌ను వివరణ కోరగా.. విజయలక్ష్మి బ్యాంకు ఖాతాలో సాంకేతిక సమస్యలు ఉన్నాయని తెలిపారు. రంగారెడ్డి ట్రెజరీ నుండి రైతుబంధు నగదు ఆమె ఖాతాలో జమ అయినా తర్వాత వెనక్కి తీసుకున్నారని చెప్పారు. ఈ విషయమై ఇప్పటికే ఉన్నతాధికారులకు నివేదించామని, సమస్య పరిష్కారం కాగానే నగదు ఖాతాలో జమ అవుతుందని తెలిపారు.

సమ్మె తాత్కాలికంగా వాయిదా



సుధాకర్‌ను సత్కరిస్తున్న కార్మికులు

కొణిజర్ల: నెల రోజులుగా పంచాయతీ కార్మికులు చేస్తున్న సమ్మెను తాత్కాలికంగా వాయిదా వేస్తున్నట్లు బుధవారం ప్రకటించారు. ఈమేరకు దీక్షా శిబిరాన్ని తొలగించారు. కార్మికుల సమస్యలను 15 రోజుల్లో పరిష్కరిస్తామని ప్రభుత్వం ఇచ్చిన హామీతో ఈ నిర్ణయం తీసుకున్నామని తెలిపారు. కాగా, గత 34 రోజులుగా భోజన వసతి కల్పించిన టీడీపీ మండల అధ్యక్షుడు తాతా సుధాకర్‌ను కార్మికులు సత్కరించారు.

మొక్కలు నాటి సంరక్షించాలి



మొక్కలు పంపిణీ చేస్తున్న కౌన్సిలర్

సత్తుపల్లిటౌన్: పట్టణంలోని 3వ వార్డులో ప్రజలకు హరితహారం కార్యక్రమంలో భాగంగా బుధవారం మొక్కలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ మేకల భవాని మాట్లాడుతూ ప్రతీ ఒక్కరు ఇళ్లలో మొక్కలు నాటి సంరక్షించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మేకల నర్సింహారావు పాల్గొన్నారు.

విద్యార్థులకు నోట్ పుస్తకాలు, స్టేషనరీ..

కల్లూరు: మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు రూ.10 వేల విలువైన నోటు పుస్తకాలు, ఇతర సామగ్రిని పంపిణీ చేశారు. లయన్స్ క్లబ్ ఆఫ్ కొత్తగూడెం మిలీనియం ఆధ్వర్యంలో సంగం సాయిరామ్ పుట్టిన రోజును పురస్కరించుకుని ఎంపీఐ సంగం వెంకట పుల్లయ్య వీటిని అందజేసి మాట్లాడారు. ఎంఈఓ దామోదర ప్రసాద్, జెడ్పీటీసీ కట్టా అజయ్‌కుమార్, హెచ్‌ఎం వెంకటేశ్వరరావుతో పాటు పసుమర్తి చందర్‌రావు, గబ్బెట రాజయ్య, గుత్తుల శ్రీనివాసరెడ్డి, సంగం రామకృష్ణ, భద్రు పాల్గొన్నారు.

కాంగ్రెస్ దళిత విభాగం చైర్మన్‌ను కలిసిన చెన్నారావు

కొణిజర్ల: కాంగ్రెస్ దళిత విభాగం జాతీయ అధ్యక్షుడు రాజేష్ లిలోతియాను మండలంలోని గోపవరానికి చెందిన దళిత విభాగం రాష్ట్ర కమిటీ సభ్యుడు దర్శి చెన్నారావు బుధవారం కలిశారు. హైదరాబాద్ గాంధీ భవన్‌లో జరిగిన ఎస్సీ విభాగం ముఖ్య నేతల సమావేశానికి హాజరైన చెన్నారావు జాతీయ అధ్యక్షుడిని కలిసి పలు అంశాలపై చర్చించారు.

టీకాలతో పిల్లలకు ఆరోగ్యం

ముదిగొండ: పిల్లలకు వైద్యుల సూచనల మేరకు అన్ని టీకాలు వేయిస్తే సంపూర్ణ ఆరోగ్యం దరి చేరుతుందని ఎస్‌ఎంఓ డాక్టర్ ప్రశాంత్ తెలిపారు. ఈమేరకు ముదిగొండ పీహెచ్‌సీ, ఉప కేంద్రాలను బుధవారం పరిశీలించిన ఆయన మిషన్ ఇంద్రధనుష్‌పై ఆరా తీశారు. వైద్యాధికారి అరుణాదేవి, ఉద్యోగులు దుర్గామల్లేశ్వరి, నాగమణి, సరోజిని, రాణి, వసంత పాల్గొన్నారు.

బీఆర్‌ఎస్‌లో చేరిక

బోనకల్: మండలంలోని గార్లపాడులో వివిధ పార్టీల నాయకులు బీఆర్‌ఎస్‌లో చేరారు. గ్రామంలో పలు అభివృద్ధి పనులకు బుధవారం రాత్రి జెడ్పీ చైర్మన్ లింగాల కమల్‌రాజు శంకుస్థాపన చేయగా ఆయన సమక్షాన వారు బీఆర్‌ఎస్‌లో చేరడంతో ఆహ్వానించారు. మధిర మార్కెట్ చైర్మన్ బందం శ్రీనివాసరావు, నాయకులు చేబ్రోలు మల్లికార్జున్‌రావు, బానోతు కొండ పాల్గొన్నారు.

మూడు రోజుల గడువు సరికాదు

సత్తుపల్లిటౌన్: తెలంగాణ ప్రభుత్వం ఇళ్లు లేని నిరుపేదలకు గృహలక్ష్మి పథకం కింద రూ.3 లక్షల ఆర్థిక సాయం ప్రకటించినా దరఖాస్తుకు మూడు రోజులే గడువు ఇవ్వటం సిగ్గుచేటని జనసేన సత్తుపల్లి నియోజకవర్గ ఇన్‌చార్జ్ బండి నరేష్ విమర్శించారు. సత్తుపల్లిలో బుధవారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ వైస్సీ దరఖాస్తులకు 15 రోజులు సమయమిచ్చిన ప్రభుత్వం గృహలక్ష్మి దరఖాస్తుల గడువు కూడా పొడిగించాలని డిమాండ్ చేశారు. నాయకులు మిరియాల శివాజీ, శరత్, ఆళ్ల నరేష్, జహీర్ తదితరులు పాల్గొన్నారు.

అందరికీ మంజూరు చేయాలి

చింతకాని: గృహలక్ష్మి పథకం ద్వారా అర్హులందరికీ ఇళ్ల నిర్మాణం కోసం ఆర్థికసాయం అందజేయాలని తెలంగాణ ఎమ్మార్పీఎస్ ఉపాధ్యక్షుడు లంకా వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు. ఈమేరకు బుధవారం తహసీల్దార్ రమేష్‌కు వినతిపత్రం అందజేసి ఆయన మాట్లాడారు. నాయకులు శ్రీను, నాగరాజు, గోపి తదితరులు పాల్గొన్నారు.

ఓటు హక్కు వినియోగించుకోవాలి

ముదిగొండ: అర్హులైన ప్రతీ ఒక్కరు ఓటరు జాబితాలో పేరు నమోదు చేసుకుని ఓటు హక్కు వినియోగించుకోవాలని తహసీల్దార్ రామారావు సూచించారు. మండలంలోని కమలాపురం గ్రామ పంచాయతీ కార్యాలయంలో ఈవీఎంల ద్వారా ఓటు హక్కు వినియోగంపై గ్రామస్తులకు బుధవారం అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ మాట్లాడగా ఎస్‌ఐ గజ్జల నరేష్, ఉద్యోగి ఉషారాణి తదితరులు పాల్గొన్నారు.

నేటివరకు దరఖాస్తుల స్వీకరణ

ఎర్రుపాలెం: గృహలక్ష్మి పథకం కోసం దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు తహసీల్దార్ ఉషాశారద తెలిపారు. ఈసందర్భంగా బుధవారం ఆమె మాట్లాడుతూ గురువారం సాయంత్రం 5గంటల్లోపు అర్హులు దరఖాస్తులు చేసుకోవాలని సూచించారు. ఆదాయం, కుల ధృవీకరణ పత్రాలు దరఖాస్తుకు జత చేయాల్సిన అవసరం లేదని చెప్పారు. ఈ మేరకు పాస్‌పోర్ట్ ఫొటో, ఓటరు, ఆధార్, రేషన్ కార్డులు, బ్యాంకు పాసు పుస్తకం జిరాక్స్ సమర్పించాలని సూచించారు.

ఉద్యోగులకు కంటి పరీక్షలు

పెనుబల్లి: జాతీయ రహదారి నిర్మాణ పనులు చేస్తున్న కేఎంవీ ప్రాజెక్టు లిమిటెడ్‌తో పాటు జాతీయ రహదారుల శాఖ అధికారుల ఆధ్వర్యాన బుధవారం ముత్తగూడెంలోని ప్రాజెక్టు కార్యాలయంలో ఉద్యోగులు, కార్మికులకు కంటి పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా అవసరమైన వారికి కంటి అద్దాలు, మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో అమీర్, నారాయణ, మహేష్‌కుమార్ పాల్గొన్నారు.

బీఆర్‌ఎస్ నేత మృతికి ఎమ్మెల్యే సంతాపం

సత్తుపల్లిరూరల్: మండలంలోని రామగోవిందాపురానికి చెందిన బీఆర్‌ఎస్ బీసీ సెల్ అధ్యక్షుడు, ఎస్‌డీవీఆర్ ఉన్నత పాఠశాల చైర్మన్ గాయం రాంబాబు గుండెపోటుతో మృతి చెందగా ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య సంతాపం ప్రకటించారు. ఈమేరకు బుధవారం ఆయన మృతదేహం వద్ద నివాళులర్పించి కుటుంబీకులను పరామర్శించారు. జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ కొత్తూరు ఉమామహేశ్వరరావు, జెడ్పీటీసీ కూసంపూడి రామారావు, ఆత్మకమిటీ చైర్మన్ వనమా వాసుతో పాటు యాగంటి శ్రీనివాసరావు, రఫీ, శీలపురెడ్డి హరికృష్ణారెడ్డి, మందపాటి శ్రీనివాసరెడ్డి, దేశిరెడ్డి రంగారెడ్డి తదితరులు పాల్గొన్నారు. అలాగే, కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా రాగమయి, కొండూరు సుధాకర్ తదితరులు కూడా రాంబాబు మృతదేహం వద్ద నివాళులర్పించారు.

మణిపూర్ దాడులకు పాలకులదే బాధ్యత

సత్తుపల్లిటౌన్: కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం గిరిజనులు, దళితులు, మైనార్టీలపై ఫాసిస్టు దాడులు చేస్తూ దేశ సహజ సంపదలను కార్పొరేట్ కంపెనీలకు దోచిపెడుతోందని ప్రజాపంథా జిల్లా కార్యదర్శి గోకినేపల్లి వెంకటేశ్వరరావు ఆరోపించారు. సత్తుపల్లిలోని నీలం రామచంద్రయ్య భవనంలో బుధవారం జరిగిన సదస్సులో ఆయన మాట్లాడుతూ మణిపూర్ గిరిజనులపై జరుగుతున్న దాడులకు కేంద్రం, అక్కడి రాష్ట్ర ప్రభుత్వమే బాధ్యత వహించాలని స్పష్టం చేశారు. కాగా, తెలంగాణలో కూడా కేసీఆర్ ప్రభుత్వం హరితహారం పేరుతో పోడు భూముల నుంచి గిరిజనులు, పేదలను వెళ్లగొట్టేందుకు యత్నిస్తోందని ఆరోపించారు. అనంతరం పట్టణంలో ప్రదర్శన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి టి.రాజు, నాయకులు ఎ.వెంకన్న, కె.రవి, జి.లలిత, గంటా శ్రీను, వెంకటేష్, నారాయణ తదితరులు పాల్గొన్నారు.

ఆదివాసీ కాంగ్రెస్ చైర్మన్‌గా గోపాల్‌నాయక్



గోపాల్‌కు నియామకపత్రం ఇస్తున్న చంద్రప్రకాష్

కారేపల్లి: ఆదివాసీ కాంగ్రెస్ మండల చైర్మన్‌గా వెంకట్యాతండాకు చెందిన వాంకుడోత్ గోపాల్‌నాయక్ నియమితులయ్యారు. ఈసందర్భంగా ఆయనకు కారేపల్లిలో బుధవారం కాంగ్రెస్ మండల అధ్యక్షుడు తలారి చంద్రప్రకాష్ నియామకపత్రం అందజేశారు. నాయకులు సురేందర్ మనియార్, పాలగాని శ్రీనివాస్, ఇమ్మడి తిరుపతిరావు, ఓంప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

చెట్టు తొర్ర నుండి నీటి ధార!

వైరా: మిషన్ భగీరథ పైపులైన్ లీకేజీతో నీరు ధారగా వస్తుండగా.. చెట్టు తొర్ర నుంచి వస్తోందనే ప్రచారంతో స్థానికులు చూసేందుకు ఆసక్తి కనబరిచారు. వైరాలోని శ్రీనివాస థియేటర్ ఎదురుగా చింతచెట్టు పక్క నుంచి మిషన్ భగీరథ పైప్‌లైన్ వెళ్తోంది. చెట్టు అడుగుభాగాన కొట్టేయగా రంధ్రం ఏర్పడింది. ఇంతలోనే బుధవారం పైపులైన్‌కు లీకేజీ ఏర్పడి నీరు వస్తుండడంతో చెట్టు తొర్రలో నుంచే నీరు వస్తోందనుకున్నారు. సిబ్బంది వాల్వ్‌ను బంద్ చేయడంతో ఆర్‌అండ్‌బీ రోడ్డు వెంట వృథా వెళ్లిన నీటి ప్రవాహం ఆగిపోయింది.

భూ వివాదంలో కేసు

పెనుబల్లి: మండలంలోని రామచందర్‌రావు బంజర్‌లో అన్నదమ్ముల పిల్లల మధ్య నెలకొన్న భూవివాదంపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై జి.సూరజ్ తెలిపారు. గ్రామానికి చెందిన కొలికపోగు సుందర్‌రావుకు 15 కుంటల వ్యవసాయ భూమి ఉంది. అదే గ్రామానికి చెందిన కొలికపోగు వెంకటేశ్వరరావు, ఆయన కుటుంబీకులు కంచె వేయడానికి యత్నించగా కొలికపోగు సుందర్‌రావు, భార్య తదితరులు అడ్డుకున్నారు. దీంతో వెంకటేశ్వరరావు, సుందర్‌రావు కుటుంబీకుల నడుమ ఘర్షణ జరగడంతో సుందర్‌రావు ఇచ్చిన ఫిర్యాదుతో కేసు నమోదు చేసినట్లు ఎస్సై వెల్లడించారు..

సమస్యలు పరిష్కరించాలని ధర్నా

బోనకల్: ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని సీపీఐ మండల కార్యదర్శి యంగల ఆనందరావు డిమాండ్ చేశారు. ఈ మేరకు తహసీల్దార్ కార్యాలయం ఎదుట బుధవారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గృహలక్ష్మి దరఖాస్తు గడువు పెంచడంతో పాటు నియోజకవర్గానికి 5 వేల ఇళ్లు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. అలాగే, అర్హులందరికీ ఆసరా పింఛన్లు మంజూరు చేయాలన్నారు. అనంతరం తహసీల్దార్ పున్నంచందర్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు తూము రోషన్ కుమార్, జక్కుల రామారావు, ఆకెన పవన్, తోటపల్లి ఆనందరావు, బుర్రి నాగేశ్వరావు, యంగల పెద్ద రమేష్, కృష్ణవేణి, రంగమ్మ, రేణుక, మాధవి తదితరులు పాల్గొన్నారు.

సైబర్ నేరాలపై అవగాహన



స్థానికులకు అవగాహన కల్పిస్తున్న సిబ్బంది

ఏన్కూరు: ప్రజలు సైబర్ నేరాల బారిన పడకుండా మండల కేంద్రంలో పోలీసులు బుధవారం అవగాహన కల్పించారు. అపరిచితవ్యక్తులు ఫోన్ చేసినా, మెసెజ్ పంపినా స్పందించొద్దని సూచించారు. ఎవరైనా మోసపోతే వెంటనే పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పోలీసు కానిస్టేబుళ్లు పాల్గొన్నారు.

ఘనంగా ఆదివాసీ దినోత్సవం



సత్తుపల్లిరూరల్ : ఏకలవ్యుడి విగ్రహానికి నివాళులర్పిస్తున్న కమాండెంట్ వెంకటరాములు

సత్తుపల్లిరూరల్: ప్రపంచ ఆదివాసీ దినోత్సవాన్ని సత్తుపల్లి మండలంలోని పలు గ్రామాల్లో బుధవారం ఘనంగా నిర్వహించారు. గంగారం 15వ బెటాలియన్‌లో కమాండెంట్ పి.వెంకటరాములు ఏకలవ్యుడి విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. సహాయ దళాధిపతులు ఎం.ఉదయ్‌భాస్కర్, ఆర్.నాగేశ్వరరావు, ఎం.శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు. అలాగే, యాతాలకుంట, బుగ్గపాడుల్లో కాంగ్రెస్ నాయకుడు డాక్టర్ మట్టా దయానంద్, గంగారం గుట్ట బజార్‌లో కొండూరు సుధాకర్, చెరుకుపల్లిలో జరిగిన వేడుకల్లో టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోటూరి మానవతారాయ్ పాల్గొన్నారు.

- ఏన్కూరు: మండల కేంద్రంలోని ప్రధాన సెంటర్ నుండి పోలీస్‌స్టేషన్ వరకు ర్యాలీ నిర్వహించి కొమురం భీం విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. నాయకులు మలకం శ్రీను, బొర్ర తిరుపతయ్య, అరెం రామయ్య, ముక్తి వెంకటేశ్వర్లు, పూసం సుధీర్ తదితరులు పాల్గొన్నారు.
- కారేపల్లి: ఆదివాసీ సంక్షేమ సంఘం, తుడుందెబ్బ ఆధ్వర్యాన ఆదివాసీలు కారేపల్లిలో ర్యాలీ నిర్వహించారు. కారేపల్లి పోలీస్‌స్టేషన్ సెంటర్‌లోని కొమరం భీం విగ్రహానికి ఎస్‌ఐ పుష్పాల రామారావు, ఎంపీడీఓ చంద్రశేఖర్ పూలమాలలు వేసి నివాళులర్పించారు. నాయకులు వట్టం నాగేశ్వరరావు, పూనెం శివరాం, ఆలెం లింగరాజు, ఎల్లబోయినా రాంప్రసాద్, కల్తీ రాంప్రసాద్, పాయం మునీందర్, ఈసాల రాంబాబు, పొదెం నాగేశ్వరరావు, ఈసం నర్సయ్య, కోటేశ్వరరావు, ఈసం అరుణ, బొల్లి అప్పారావు, విజయ పాల్గొన్నారు. అలాగే, డీసీసీ అధ్యక్షుడు పువ్వాళ్ల దుర్గాప్రసాద్, కాంగ్రెస్ నాయకులు మాలోత్ రాందాస్‌నాయక్, బొర్రా రాజశేఖర్, ధరావత్ రాంమ్మూర్తి నాయక్, పగడాల మంజుల బుధవారం రాత్రి పలు ఆదివాసీ గ్రామాల్లో నిద్ర చేశారు.



ఏన్కూరు : ర్యాలీలో పాల్గొన్న నాయకులు



సత్తుపల్లిరూరల్ : గంగారంలో నివాళులర్పిస్తున్న కాంగ్రెస్ నాయకుడు సుధాకర్, తదితరులు



కారేపల్లిలో..

పేదల సంక్షేమమే కాంగ్రెస్ లక్ష్యం



కరపత్రాలు పంపిణీ చేస్తున్న దయానంద్

కల్లూరు రూరల్: పేదల సంక్షేమమే పరమావధిగా కాంగ్రెస్ పాలన ఉంటుందని ఆ పార్టీ నాయకుడు డాక్టర్ దయానంద్ తెలిపారు. మండలంలోని లక్ష్మీపురంలో బుధవారం 'ఇంటింటికీ కాంగ్రెస్' కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కరపత్రాలు పంపిణీ చేశారు. నాయకులు శివకుమార్, సత్యంబాబు, ఉస్మాన్, రాము, రామారావు, తురాబ్‌అలీ, సైదులు, ఎల్లంకి రామారావు పాల్గొన్నారు.